ఉమ్మడి వరంగల్ తరంగాలు
హనుమకొండ - వరంగల్ - జనగామ - మహబూబాబాద్ - భూపాలపల్లి - ములుగు

తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460






## భక్తులకు అమ్మవార్లపై భక్తి విశ్వాసం

# పెంపొందించాలి

ప్రతి శాఖ అధికారులు నిర్ణీత సమయంలో పనులు పూర్తి చేయాలి
మేడారం జాతరపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి
150 కోట్ల రూపాయలతో భక్తుల సౌకర్యార్థం ఏర్పాట్లు
దేవుళ్ళ వద్ద రాజకీయం చేసిన నాయకులు ఎవరు ఎదగలేదు
మంత్రి ధనసరి అనసూయ సీతక్క





**ములుగు ప్రతినిధి, సెప్టెంబర్ 09,తరంగాలు** : వచ్చే సంవత్సరం జనవరి 28 నుండి 31వ తేదీ వరకు జరగనున్న మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ మహా జాతరను పురస్కరించుకొని భక్తులకు సకల సౌకర్యాలు ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని, మేడారంలో జరుగునున్న పనులను పరిశీలించడానికి వారంలోగా ముఖ్యమంత్రి మేడారాన్ని పర్యటిస్తారని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళాశిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. మంగళవారం జిల్లాలోని ఎస్ఎస్ తాడువాయి మండలం మేడారం

2

## విద్యార్థుల విద్య,ఆరోగ్యం పట్ల

# శ్రద్ధ వహించాలి

విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఇష్టపడి చదవాలి
మానసిక ఒత్తిడికి గురికావొద్దు
బోర్డు పరీక్షలకు ఇప్పటి నుంచే స్పష్టమైన ప్రణాళికతో చదివి విజయం సాధించాలి
గిర్మాజీపేట ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేసిన
వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



2

## ఇంతేజార్ గంజ్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన

# సీపీ సన్ ప్రీత్ సింగ్



**వరంగల్ ప్రతినిధి, సెప్టెంబర్ 09,తరంగాలు** : వరంగల్ నగరంలోని ఇంతేజార్ గంజ్ పోలీస్ స్టేషన్‌ను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్‌కు చేరుకున్న కమిషనర్ కు స్టేషన్ సిబ్బంది మొక్క అందజేసి సాదరంగా ఆహ్వానించారు.తరువాత కమిషనర్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి శుభ్రత, భద్రతా ఏర్పాట్లు, సిబ్బంది విధి నిర్వహణపై సమీక్ష జరిపారు. స్టేషన్ రిసెప్షన్ సిబ్బంది పనితీరు, కేసుల నమోదు ప్రక్రియను పరిశీలించారు. అదేవిధంగా స్టేషన్ పరిధిలో నమోదైన

2

## అక్రమ ఇసుక రవాణ చేస్తున్న

# 7 ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

**రాయపర్తి, సెప్టెంబర్ 09,తరంగాలు** : అక్రమంగా ఇసుక రవాణ చేస్తున్న 7 ఇసుక ట్రాక్టర్లును పట్టుకున్నట్లుగా రాయపర్తి ఎస్సై ముత్యం రాజేందర్ తెలిపారు. మండంలోని కొత్తూరు గ్రామ శివారు నుంచి ఎటువంటి అనమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణ చేస్తున్నట్లుగా వచ్చిన సమాచారం మేరకు సోదాలు నిర్వహించిగా అక్రమంగా ఇసుక తరలిస్తున్న 7 ఇసుక ట్రాక్టర్లు పట్టుకొని పోలీసు స్టేషన్కు తరలించి, కేసు నమోదు చేసినట్లు ఎస్సై ముత్యం రాజేందర్ తెలిపారు.ప్రభుత్వ ఆనుమతి లేకుండా ఇసుక రవాణా చేసినా, డంపింగ్ చేసినా కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు.ఎస్సై తో పాటు పోలీస్ సిబ్బంది ఎల్లయ్య, గణేష్, సుమన్, సంపత్ తదితరులు ఉన్నారు.



# భక్తులకు అమ్మవార్లపై భక్తి విశ్వాసం పెంపొందించాలి

**మొదటి తరువాయి** గ్రామంలో జిల్లా కలెక్టర్ దివాకరటి.ఎస్., ఎస్పీ డాక్టర్ శబరిష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచంద్ర లతో కలసి ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న విఐపి పార్కింగ్ రోడ్డు, పోలీస్ కంట్రోల్ రూమ్, హరిత హెూటల్ తదితర ప్రాంతాలను పరిశీలించారు .అనంతరం మేడారంలోని ఐటీడీఏ సమావేశపు హాల్లో అమ్మవార్ల పూజారులు, అన్ని శాఖల అధికారులతో శ్రీ మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతర 2026 పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ భక్తుల సౌకర్యాల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 150 కోట్ల రూపాయలను కేటాయించిందని, కేటాయించిన నిధులతో ఆయా శాఖల అధికారులు 100 రోజుల నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. గద్దెల ప్రాంతంలో పూజారుల మనోభావాలు దెబ్బ తినకుండా వారి సూచనలు మేరకు నూతన హంగులతో శ్వాశతంగా నిలిచిపోయేలా పనులు చేయాలని, మేడారం గ్రామస్తులు పూజార్ల అభిప్రాయాలను సైతం పరిగణలోకి తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర పండుగనే కాకుండా మరో కుంభమేళా తరహాలో జరగనున్న జాతరకు సామాన్య పౌరుని నుండి రాష్ట్రపతి, ప్రధానమంత్రి లాంటి ముఖ్యులు హాజరయ్యే అవకాశం ఉన్నందున వివిఐపి లకు ఇబ్బందులు రాకుండా విమానాలు సైతం దిగే విధంగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఈసారి చేపట్టనున్న పనులు శాశ్వతంగా ఉండే విధంగా పనులపై దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. దేవుళ్ళు కలిగిన ప్రాంతంలో రాజకీయాలు చేసే ఏ రాజకీయ నాయకుడు ఎదగలేదని, రానున్న మహా జాతరను విజయవంతం చేయడానికి అన్ని శాఖల అధికారులు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకుని సమన్వయంతో ముందుకు సాగాలని అన్నారు. భక్తులకు అమ్మవార్లపై భక్తి విశ్వాసం పెంపొందించేలా జాతర ఏర్పాట్లు చేయాలని ఆమె సూచించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్,ఫ్లీచ్ ఇండియా ఫౌండేషన్ స్థపతి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డాక్టర్ ఈ శివ నాగిరెడ్డి, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, పూజారుల సంఘం అధ్యక్షుడు జగ్గరావు, ఈ ఓ వీరస్వామి, ఆర్కిటెక్చర్, ఇంజనీరింగ్ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల విద్య,ఆరోగ్యం పట్ల

# శ్రద్ధ వహించాలి



**వరంగల్ ప్రతినిధి, 9 సెప్టెంబర్, తరంగాలు:** వరంగల్ ఆటోనగర్ లోని గిర్మాజీపేట ప్రభుత్వ, ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను మంగళవారం వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులకు అక్షయ పాత్ర వారిచే వడ్డిస్తున్న మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించి విద్యార్థులకు రుచి గురించి అడిగి తెలుసుకుని, నిర్వాహకులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. పాఠశాలలోని పలు అంశాలను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ముందుగా ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులతో అక్షరాలు, పదాలు చదివించారు. ఆపై హైస్కూల్ తరగతులను సందర్శించి, పదవ తరగతి విద్యార్థుల తెలుగు, హిందీ, ఇంగ్లీష్ భాషల పఠన సామర్థ్యాన్ని పరిశీలించి, పాఠాలు బోధించి, పాఠ్యాంశాలపై ప్రశ్నలు అడిగి, వారి విషయావగహన పరీక్షించారు. మెరుగైన బోధన అందించుటకు ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు.భవిష్యత్తులో మీరేం అవుతారని, మీ ఆశయం ఏమిటని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వ్యక్తిత్వ వికాసం పెంపొందించే మంచి మాటలు చెబుతూనే.. జీవిత లక్ష్యం ఏమిటని

**విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఇష్టపడి చదవాలి**

**మానసిక ఒత్తిడికి గురికావొద్దు**

**బోర్డు పరీక్షలకు ఇప్పటి నుంచే స్పష్టమైన ప్రణాళికతో చదివి విజయం సాధించాలి**

**గిర్మాజీపేట ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేసిన వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

కుశల ప్రశ్నలను సంధించి విద్యార్థుల నుండి సమాధానాలు రాబట్టారు. విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఇష్టపడి చదవాలని, మానసిక ఒత్తిడికి గురికావొద్దని సూచించారు. బోర్డు పరీక్షలకు ఇప్పటి నుంచే స్పష్టమైన ప్రణాళికతో చదివి విజయం సాధించాలని ఆకాంక్షించారు.మెరుగైన విద్య బోధించాలని ఉపాధ్యాయులను కలెక్టర్ ఆదేశించారు.కలెక్టర్ వెంట డిఆర్ ఓ విజయలక్ష్మి, తహసీల్దార్ ఇక్బాల్, ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు భోపాల్, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.



### ఇంతేజార్ గంజ్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన

# సీపీ సన్ ప్రీత్ సింగ్



**మొదటి తరువాయి** ముఖ్యమైన కేసులు, స్థానిక కాలనీల పరిస్థితులు, రౌడీ షీటర్లు, అనుమానితులు, కేడీల జాబితా తదితర అంశాలపై ఇన్‌స్పెక్టర్ షుకూర్ ను అడిగి తెలుసుకున్నారుఈ సందర్భంగా కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ సిబ్బంది ప్రజలతో మరింత సమన్వయంతో వ్యవహరించి, సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు.సీపీతో పాటు సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా, ఏఎస్పీ శుభమ్ తదితరులు పాల్గొన్నారు.

### బాధితుడికి ఆర్థిక సహాయం అందజేసిన

# పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**హైదరాబాద్, సెప్టెంబర్ 09,తరంగాలు** : రాయపర్తి మండలం తిరుమలాయపల్లి గ్రామానికి చెందిన వశపాక రవికుమార్ అనారోగ్యం దృష్ట్యా బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి మంగళవారం వశపాక రవికుమార్‌ను హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స నిమిత్తం చేర్పించి, వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలన్నారు.అనంతరం బాధితుడికి ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా రవికుమార్ కుటుంబ సభ్యులు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

### సమాచార హక్కు చట్టం సాధన కమిటీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్.దిలీప్ రావ్



**వరంగల్ ప్రతినిధి, 9 సెప్టెంబర్, తరంగాలు:** సమాచార హక్కు చట్టం సాధన కమిటీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్.దిలీప్ రావ్ నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం ఆ కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్, రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి, జాతీయ ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం, ఎన్.దిలీప్ రావ్ కు నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా దిలీప్ రావ్ మాట్లాడుతూ.. ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి బయటకు తీస్తూ సమాచార హక్కు చట్టం గురించి పౌరులకు, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు గోపీనాథ్ కట్టెకోల,వేముల పుష్పలత, రాష్ట్ర కార్యదర్శి గండు వెంకటేశ్వర్లు,రాష్ట్ర సంయుక్త నీలం వెంకట మధు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రశేఖర్, అరుణ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులకు పీఎస్ఆర్ ట్రస్ట్ షూస్ పంపిణీ



విద్యార్థులకు షూస్ పంపిణీ చేస్తున్న మంత్రి పొంగులేటి

**పాలేరు ఆర్సీ, 09సెప్టెంబర్ (తరంగాలు )** పాలేరు నియోజకవర్గంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న చిన్నారులకు ఉచితంగా షూస్ పంపిణీ కార్యక్రమానికి తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సూచనల మేరకు పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ శ్రీకారం చుట్టింది. మంగళవారం కూసుమంచి మండలం నరసింహులగూడెంలో జరిగిన కార్యక్రమంలో మంత్రి స్వయంగా 1 నుంచి 5వ తరగతి చదువుతున్న బాలబాలికలకు షూస్ అందజేశారు. మిగిలిన ప్రాంతాల్లో ఆయా ప్రాంతాల కాంగ్రెస్ పార్టీ నాయకులు పంపిణీ నిర్వహించారు. కూసుమంచి మండలంలోని 62 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో 1700 జతల షూస్ పంపిణీ చేశారు. కొత్త షూస్ అందుకున్న చిన్నారులు ఆనందంతో కళకళలాడారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు మాట్లాడుతూ%ౌ% " మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఎల్లప్పుడూ పేదల అంటే మక్కువ చూపే నాయకుడు. ఆయన సూచనల మేరకు పీఎస్ఆర్ ట్రస్ట్ తీసుకుంటున్న ఈ తరహా చర్యలు చిన్నారుల భవిష్యత్తుకు ఎంతో ఉపయోగకరంగా నిలుస్తాయి. ఒక చిన్న అవసరాన్ని తీర్చడం ద్వారా పిల్లల్లో చదువుపై ఆసక్తి పెంచడం మంత్రి ప్రత్యేకత". తల్లిదండ్రులకు వ్యయ భారాన్ని తగ్గించడంలో, చిన్నారులకు సౌకర్యం కల్పించడంలో పెద్ద సహాయం. ఇలాంటి సేవా చర్యలు మరిన్ని జరగాలని ఆశిస్తున్నాం" అని పేర్కొన్నారు.

## రాబోయే మూడు సంవత్సరాల్లో అర్హులందరికీ

# ఇందిరమ్మ ఇళ్లు

- గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసింది
- అన్నీ సరిచేసుకుంటూ సంక్షమం సాగిస్తున్నాం
- ఇందిరమ్మ ఇడ్లకు టన్ను రూ.11వందలకే ఇసుక
- ఇతర అవసరాలకు రూ.13వందలకు అందిస్తున్నాం
- ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి
- కూసుమంచి పర్యటనలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**పాలేరు ఆర్సీ,09 సెప్టెంబర్ (తరంగాలు )** రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్లిష్టమైనా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తూనే ఉన్నమని, పేదలకు అండగా నిలవడం మా ప్రభుత్వ ధ్యేయంగా భావించి, రాబోయే మూడు సంవత్సరాల్లో అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తాం అని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.మంగళవారం పాలేరు నియోజకవర్గ పర్యటనలో భాగంగా ఆయన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నాయకన్‌గూడెం గ్రామంలో రూ.20 లక్షలతో నిర్మించిన పంచాయతీ కార్యాలయ భవనాన్ని ప్రారంభించారు. నర్సింహులగూడెం గ్రామంలో రూ.1.33 కోట్లతో కిష్టాపురం - నర్సింహులగూడెం పీఆర్ రోడ్డుకు, కిష్టాపురం గ్రామంలో రూ.1.61 కోట్లతో కిష్టాపురం - పోచారం పీఆర్ రోడ్డుకు, రూ.2.40 కోట్లతో కిష్టాపురం-ముత్యాలగూడెం పీఆర్ రోడ్డుకు శంకుస్థాపనలు చేశారు. జుజ్జులరావుపేటలో రూ. 88 లక్షలతో జుజ్జులరావుపేట ఆర్ అండ్ బీ రోడ్డును మల్లాయిగూడెం పీఆర్ రోడ్డుతో కలిపే బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం కూసుమంచి జూనియర్ కళాశాల నూతన భవన నిర్మాణ పనులను పరిశీలించి వేగంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు ఆదేశించారు. కూసుమంచి తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన శాండ్ బజార్‌ను ప్రారంభించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు తక్కువ ధరకే ఒక టన్ను గోదావరి ఇసుకను రూ.1100కు, ఇతర అవసరాలకు టన్ను రూ.1300కు అందుబాటులో ఉంచాం అని మంత్రి తెలిపారు. అనంతరం కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో నేలకొండపల్లి మండలానికి చెందిన 42, ఖమ్మం రూరల్ మండలానికి చెందిన 82 మొత్తం 124 మందికి కాటమయ్య రక్షక కిట్లు పంపిణీ చేశారు. కూసుమంచి మండలానికి చెందిన 18 మందికి కళ్యాణలక్ష్మి చెక్కులు అందజేశారు. పాలేరు నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన 20 మంది క్రైస్తవ మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయా కార్యక్రమాలను ఉద్దేశించి మంత్రి పొంగులేటి మాట్లాడుతూ%ౌ%గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎనిమిది లక్షల వేల కోట్ల రూపాయల అప్పు చేసి పేదలపై భారాలు మోపింది. పేదలకు ఇళ్లు కడితే కమీషన్లు రావని వదిలేసింది. కానీ వేల కోట్లు దండుకోవచ్చని కాళేశ్వరం ప్రాజెక్టును అతి తక్కువ ఖర్చుతో కట్టారు. ప్రస్తుత ఇందిరమ్మ ప్రభుత్వం మాత్రం భిన్నంగా పేదల కోసం నిజాయితీగా పనిచేస్తోంది. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాం" అని గుర్తు చేశారు. "ఇల్లు అవసరమైన ప్రతి అర్హుడి కల నెరవేర్చే వరకు ప్రభుత్వం వెనుకడుగు వేయదని పొంగులేటి భరోసా ఇచ్చారు."మండలంలోని పలు గ్రామాలలో నిర్వహించిన కార్యక్రమాలలో ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## దహన సంస్కారాలకు

# పరుపాటి ఆర్థికసాయం



నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

**రాయపర్తి,సెప్టెంబర్ 09,తరంగాలు:** కుటుంబాన్ని పోషించే పెద్ద మృతి చెందడంతో ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్,బీఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాసరెడ్డి దహన సంస్కారాల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేశారు. రాయపర్తి మండలం కిష్టపురం గ్రామంలో నిరుపేద కుటుంబనికి చెందిన గిరికత్తుల రాములు అనారోగ్యంతో మృతి చెందాడు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు బీఆర్ఎస్ నాయకులు రాములు పార్థివ దేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం దహన సంస్కరలకు ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 5వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందించిన వారిలో రాయపర్తి మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ప్రతినిధి గజావెల్లి ప్రసాద్, మండల పార్టీ నాయకులు సంకినేని ఎల్లస్వామి, చందు రామ్, ఎండీ యకూబ్,స్థానిక నాయకులు అయిన పార్టీ ముఖ్య నాయకులు కేవిడి యాదగిరి, ముత్యం రవి, వంశీ, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాళోజీ జయంతి వేడుకలు



కాళోజీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్

**కేసముద్రం ప్రతినిధి,సెప్టెంబర్. 09, తరంగాలు:**కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలను మంగళవారం కేసముద్రం మండల కేంద్రంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిర్రా యాకాంతం గౌడ్ కాళోజీ చిత్రపటానికి పూలమాల వేశారు. అనంతరం ప్రసంగిస్తూ కాళోజీ కవిత్వం, ఆయన సాహిత్య స్ఫూర్తి, సమాజంపై చూపిన ప్రభావం గురించి వివరించారు. నా గొడవ పేరుతో సమకాలీన సామాజిక సమస్యలపై నిర్మొహమాటంగా స్పందించిన వ్యక్తి కాళోజీ అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

## మాజీ సర్పంచ్ సుష్మ రాజ్ గోపాల్ గౌడ్ కుటుంబానికి

# చిలువేరు సమ్మయ్య గౌడ్ పరమార్శ





**మహబూబాబాద్,ప్రతినిధి, సెప్టెంబర్. 09,తరంగాలు**
:నెల్లికుదురు మండలం బొడ్లాడ గ్రామ తాజా మాజీ సర్పంచ్ మంద సుష్మ రాజగోపాల్ గౌడ్ తండ్రి రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగి జలగం వెంకన్న అకాల మరణం చెందగా వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి వెంకన్న పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ప్రగాఢ సానుభూతిని తెలిపి సుష్మ రాజగోపాల్ గౌడ్ కి, వారి కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించారు సిపిఎం రాష్ట్ర నాయకులు భిక్షమయ్య గౌడ్ దంపతులు,కేసముద్రం కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్..ఈ పరామర్శలో వీరితోపాటు మాజీ సర్పంచ్ నరేందర్ ఉన్నారు.

# జిల్లా వ్యాప్తంగా యూరియా పంపిణీకి పకడ్బందీ ఏర్పాట్లు

**అధిక ధరలకు యూరియా విక్రయించిన ఎరువుల దుకాణం సీజ్**
**రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు, వదంతులను నమ్మవద్దు**
**వ్యవసాయ శాఖ ఏడిఏ అజ్మీర శ్రీనివాసరావు, మండల ప్రత్యేక అధికారి వేముల సురేష్**



**మహబూబాబాద్, ప్రతినిధి, సెప్టెంబర్. 09,తరంగాలు:** మంగళవారం కొత్తగూడ మండల రైతువేదికలో విలేకరులతో మాట్లాడారు.జిల్లా వ్యాప్తంగా యూరియా పంపిణీకి పగడ్బందీ ఏర్పాట్లు చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అమ్మకాలను కొనసాగించడం కోసం జిల్లా యంత్రాంగం యావత్తు యుద్ధ ప్రాతిపదికన విధులు నిర్వహించడం జరుగుతుందని,కొత్తగూడ మండలంలో ఇప్పటివరకు (1750) మెట్రిక్ టన్నుల యూరియాను సరఫరా చేశామని బుధవారం (50) మెట్రిక్ టన్నులు, ఎల్లుండి (40) మెట్రిక్ టన్నులు రావడం జరుగుతుంది అని రానున్న రోజుల్లో వచ్చే యూరియాను రైతులకు వేగంగా పారదర్శకంగా సరఫరా చేయుటకు పకడ్బందీ ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు.రైతుల సౌకర్యార్థం కొత్తగూడ మండల కేంద్రంలో సబ్ సెంటర్ ను కూడా ఓపెన్ చేయడం జరిగిందన్నారు. బుధవారం కొత్తగూడ మండల కేంద్రంలో రెండు క్లస్టర్లు బత్తులపల్లి, కొత్తగూడ, పోగులపల్లి, సాదిరెడ్డిపల్లి, ఏదులపల్లి క్లస్టర్ రైతు వేదిక లలో యూరియా పంపిణీ చేయడం కోసం ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు.
అందుకు సంబంధించి రైతులకు ముందస్తు సమాచారం కూడా ఇవ్వడం జరిగింది అన్నారు.అలాగే నిబంధనలకు విరుద్ధంగా ఎరువుల దుకాణం నిర్వహిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అందులో భాగంగానే య్యారం మండల కేంద్రం లో సన ఎరువుల దుకాణం ను లైసెన్స్ క్యాన్సిల్ చేసి సీజ్ చేయడం జరిగిందన్నారు.రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అనవసర వదంతులు నమ్మవద్దని ఆయన అన్నారు.జిల్లాలో ఇప్పటివరకు 25, వేల 406, మెట్రిక్ టన్నులు యూరియా పంపిణీ చేయడం జరిగింది అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి వేముల సురేష్, స్థానిక తహసిల్దార్ కె.రాజు ఎంపీడీవో ఏ. రోజా రాణి, ఏవో ఉదయ్, ఎస్ఐ రాజ్ కుమార్, ఏఈఓ రాజ్, ఆర్ఐ, ఎన్.పరమేష్, తదితరులు ఉన్నారు.

## బంధం పల్లి వాగు పై బ్రిడ్జి నిర్మాణం
# వెంటనే చేపట్టాలి



**సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను డిమాండ్**

**. పాలేరు ఆర్సీ ,09 సెప్టెంబర్ (తరంగాలు )** తిరుమలాయపాలెం మండలం బంధం గ్రామంలో ప్రధాన రహదారి అయినటువంటి బంధం వెళ్లే వాగు పై బ్రిడ్జి నిర్మాణం చేపట్టకపోవడం వల్ల వర్షాలు వచ్చినప్పుడు ప్రజల రాకపోకలకు అనేక ఇబ్బందులు పడుతున్నారని, ఈ మధ్యకాలంలో వర్షాలు వచ్చినప్పుడు రెండు మూడు సార్లు రహదారి కొట్టకపోయిందని వరద వచ్చినప్పుడు పూర్తిగా రహదారుల ప్రజలతో సంబంధాలు తెగిపోతున్నాయని, ఇబ్బందులు పడుతున్నారని, ఇప్పటికైనా ప్రజల బాధలను అర్థం చేసుకొని ప్రభుత్వాలు వెంటనే నూతన బ్రిడ్జి పనులు ప్రారంభించి. ప్రజలను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. బ్రిడ్జిని సిపిఎం ప్రతినిధి బృందం పరిశీలించి పాదయాత్ర నిర్వహించారు. ఇప్పటికైనా స్థానిక మంత్రి శ్రీనివాసరెడ్డి స్పందించి వెంటనే బ్రిడ్జి నిర్మాణం చేపట్టి ఈ ఏరియా రాకపోకలకు సహకరించి ప్రజల్ని ఆదుకోవాలని లేనియెడల ప్రజలందరిని సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు కోడి లింగయ్య , కార్యదర్శి చాగంటి శ్రీనివాస్.జాల ఉపేందర్, చాగంటి నాగేష్, అలవాల సత్యం, చాగంటి పెద్ద వెంకన్న, కారపాటి వైకుంఠం, కోడి నవీన్, కోడి రామకృష్ణ, తుళ్లూరి నాగేశ్వరరావు, అనంతయ్య ,తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా కాళోజి నారాయణరావు
# జయంతి వేడుకలు



**జఫర్గడ్ ప్రతినిధి,సెప్టెంబర్ 9, (తరంగాలు):** ప్రజాకవి, పద్మవిభూషణ్ కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా జఫర్గడ్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా కార్యక్రమం జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ .ఈ .వి ప్రమోద్ కుమార్, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు కలిసి కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగాఎన్ యస్ యస్ పి.ఓ శ్రీ భుక్య.రాజు మాట్లాడుతూ కాళోజీ తెలంగాణ వాగ్గేయకారుడు, స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రజాకవి అని, ఆయన కవిత్వం ప్రజల సమస్యలు, సామాజిక సత్యాలను ప్రతిబింబించిందని పేర్కొన్నారు. ఆయన జీవితం, సాహిత్యం యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు.కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## అజ్మీర సురేష్ నాయక్ పై సస్పెండ్ ఎత్తివేత




**మహబూబాబాద్, ప్రతినిధి, సెప్టెంబర్. 0 9, తరంగాలు:** మహబూబాబాద్: జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్ష నుంచి అజ్మీర సురేష్ నాయక్ పైన గల సస్పెన్షన్ ఎత్తివేసినట్టు తెలంగాణ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివ చరణ్ రెడ్డి, టీపీవైసీ ఇంచార్జ్ జాతీయ కార్యదర్శి సయ్యద్ ఖలీద్ అహ్మద్ మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు.ఫిబ్రవరి మాసంలో జారీ చేసిన షోకాజ్ నోటీసు కి సురేష్ నాయక్ ఇచ్చిన వివరణకు సస్పెండ్ ను ఎత్తివేయడం జరిగిందని, తెలంగాణ ప్రదేశ్ యూత్ కాంగ్రెస్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

## కాళోజి నారాయణరావుకు నివాళి



**మహబూబాబాద్,ప్రతినిధి, సెప్టెంబర్.09, తరంగాలు:** ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా మంగళవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో కాళోజీ నారాయణరావు చిత్రాటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో (రెవెన్యూ) కె. అనిల్ కుమార్, బిసి సంక్షేమ శాఖ అధికారి నరసింహస్వామి, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం



**పాలేరు ఆర్సీ, 09సెప్టెంబర్ (తరంగాలు )** కూసుమంచి మండలంలోని ధర్మతండా ఫీడర్ పరిధి 11కేవీ లైన్ కింద పెరిగిన చెట్ల కొమ్మలను తొలగించే క్రమంలో బుధవారం 33కేవీ కూసుమంచి సబ్ స్టేషన్, కూసుమంచి సెక్షన్ పరిధిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనుందని ఏఈ డీ అశోక్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ అంతరాయం వల్ల లోక్యాతండా, కోక్యాతండా, లింగారం తండా, గంగబండతండా గ్రామాలలో వ్యవసాయ బావులకోసం ఏర్పాటు చేసిన లైన్లలో సరఫరా నిలిపివేయబడుతుందని తెలిపారు. ఈ అంతరాయం ఉదయం 9గంటలనుంచి మధ్యాహ్నం 12గంటల వరకు ఉంటుందని, అనంతరం విద్యుత్ సరఫరా యథావిధిగా కొనసాగుతుందని తెలిపారు. వినియోగదారులు, రైతులు సిబ్బందికి సహకరించాలని కోరారు.

## ఘనంగా కళోజి నారాయణరావు జయంతి వేడుకలు




**పాలేరు ఆర్సీ,09సెప్టెంబర్ (తరంగాలు )**తిరుమలాయపాలెం మండల పరిధిలోని పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కాళోజీ నారాయణరావు జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ భాషా దినోత్సవం జరుపబడినది . కళాశాల ప్రిన్సిపల్ . ఎస్ శ్రీనివాసరావు మాట్లాడుతూ కళోజి చేసిన సేవలు కొనియాడారు. తెలంగాణ పోరాటం గురించి కాలోజి నారాయణరావు జీవిత చరిత్ర గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు చావా వెంకటేశ్వర్లు, ఉపేందర్ , కె వీరస్వామి, జీకే చంద్రమౌళి, ఎన్ ఎస్ ఎస్ పి ఓ, పి నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ సంఘం అధ్యక్ష కార్యదర్శులుగా
## ముల్క మురళి,గుంజపాడుగు శ్రీనివాస్



**కేసముద్రం,మహబూబాబాద్, ప్రతినిధి,సెప్టెంబర్.09, తరంగాలు:**కేసముద్రం మండల భవన నిర్మాణ సంఘం నూతన కమిటీనీ ఎన్నుకోవడం జరిగిందని ఆ సంఘం జిల్లా కార్యదర్శి తాడబోయిన శ్రీరామ్ తెలిపారు.మండల అధ్యక్షులుగా కేసముద్రం విలేజ్ కి చెందిన ముల్క మురళి,గుంజపాడుగు శ్రీనివాస్ లను ఎన్నుకోవడం జరిగింది. ఉపాధ్యక్షులుగా నలకుర్తి ఉప్పలయ్య ,మేకల వెంకన్న ,ముల్క వెంకటేశ్వర్లు, కొండబోయిన వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శిలుగా పొడుపుగంటి రామ్మూర్తి, దాసరి ఎల్లయ్య, కంచ అనిల్, ఎండి ఇమ్రాన్ ,కోశాధికారిగా చెక్కల కటయ్య, కార్యవర్గ సభ్యులుగా పేరోజి ,నూకల ఉపేందర్ ,మహేష్ ,అశోక్, పందిరి రాజు ,ఎస్ కే పాషా, రవి ,గుగులోతు రవి, ఉపేందర్, నేర్సా లను ఎన్నుకోవడం జరిగిందని శ్రీరామ్ తెలిపారు.నూతనంగా ఎన్నుకోబడిన అధ్యక్ష కార్యదర్శులు ముల్క మురళి, గుంజపాడుగు శ్రీనివాస్ మాట్లాడుతూ తమ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## మల్లేపల్లి డబల్ బెడ్ రూమ్ ఇండ్ల సమస్యను పరిష్కరించాలి



**పాలేరు ఆర్సీ, 09 సెప్టెంబర్ (తరంగాలు)**పాలేరు నియోజకవర్గం లోని మండలంలో మల్లేపల్లి గ్రామంలో సుమారు 40 మంది డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు దరఖాస్తు చేసుకోగా అందులో 16 మందికే డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించారని, కేటాయించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో పూర్తి కావాల్సిన పనులనుపూర్తి చేయాలని, డబల్ బెడ్ రూమ్ లో నివాసం ఉంటున్న లబ్ధిదారులకు వెంటనే పట్టాలు ఇచ్చి సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రెడ్డి కి. మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్ మాట్లాడుతూ.... మల్లెపల్లి గ్రామంలో ఇండ్లు లేని నిరుపేదలు చాలామంది ఉన్నారని, గ్రామంలో ఇందిరమ్మ సెకండ్ లిస్టులో అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని అలాగే గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలోమండల కమిటీ సభ్యులు చీర్ల రాధాకృష్ణ, మల్లేపల్లి మాజీ సర్పంచ్ తాళ్లూరి రవి, మాజీ ఉప సర్పంచ్ మాదాల చిన్న వెంకటేశ్వర్లు, డివైఎఫ్ఐ మండల కమిటీ సభ్యులు ప్రతాప్ ,పార్టీ శాఖ సభ్యులు కాస్తాల వీరబాబు, డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు, గ్రామ సిపిఎం నాయకులు పాల్గొన్నారు.

# సేవాపక్షం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**బిజెపి శ్రేణులకు వన్నాల పిలుపు**

**సేవ పక్షం కార్యశాలలో పాల్గొన్న డాక్టర్ వన్నాల వెంకట రమణ**

**వరంగల్ ప్రతినిధి, సెప్టెంబర్ 09,తరంగాలు** : ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వ తేదీ వరకు నిర్వహిస్తున్న సేవాపక్షం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనిబిజెపి శ్రేణులకు వన్నాల వెంకటరమణ పిలుపునిచ్చారు.జాతీయ పార్టీ ఆదేశాల మేరకు రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు బిజెపి వరంగల్ జిల్లా పార్టీ కార్యాలయంలోసేవాపక్షం-2025 జిల్లా స్థాయి కార్యశాలకి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ హాజరయ్యారు.అనంతరం వెంకట రమణ మాట్లాడుతూలి ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వ తేదీ వరకు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న సేవాపక్షం కార్యక్రమంలో భాగంగా వరంగల్ జిల్లాలోనూ బిజెపి నాయకులు, కార్యకర్తలు సేవా కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. స్వచ్ఛభారత్, రక్తదాన శిబిరం, పేదలకు, వికలాంగులకు సహకరించడం వంటి తదితర సేవా కార్యక్రమాలు చేపట్టి సేవాపక్షం కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలని కోరారు.11 సంవత్సరాల మోదీ పాలన అన్ని రంగలలో దేశ అభివృద్ధి, వికసిత్ భారత్ వైపు దూసుకెళ్తుందని,










అమెరికా అధ్యక్షుల ఒత్తిళ్లకు లొంగకుండా పాకిస్తాన్ లో ఆపరేషన్ సింధూర్ ద్వారా పాకిస్తాన్ టెర్రరిస్టులను, మరియు తీవ్రవాదుల పట్ల పాకిస్థాన్ దేశ తిరుని ప్రపంచానికి చాటి చెప్పింది మన ప్రధాన మంత్రి మోదీ అన్నారు.మోదీ నాయకత్వం లో పాకిస్తాన్ ప్రజలకు ఎలాంటి హాని జరగకుండా టెరరిస్తులను లక్ష్యం చేసుకుని వారికీ తగిన గుణపాఠం చెప్పారని,మన భారతదేశం దౌత్య సంబంధలను ఇతర దేశాలతో కొనసాగిస్తూ, అమెరికా అధ్యక్షులు ట్రంప్ పునరాలోచనలో పడి భారతదేశం పై విధించిన సుంకంను తగ్గించే ఆలోచనలోపడ్డారు.దేశం లోని అన్ని వర్గాల ప్రజలకు జి ఎస్ టి సడలింపును క్షేత్ర స్థాయి లో తెలియచేయవల్సిన అవసరం మన మీద ఉన్నది అని డాక్టర్ వన్నాల వెంకట రమణ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సేవా పక్షం కో కన్వీనర్లు కర్నే రవీందర్, కొంతం సంగీత్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, జిల్లా ప్రధాన కార్యదర్శిలు బాకం హరిశంకర్, డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఏరుకుల రఘునారెడ్డి, గడల కుమార్, జిల్లా కోశాధికారి కూచన క్రాంతి కుమార్, జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు పోలేపాక మార్టిన్ లూథర్, మహిళా మోర్చా అధ్యక్షురాలు కాసు శిల్ప, జిల్లా, మండల పదాధికారులు, సేవాపక్షం మండల కన్వీనర్, కో కన్వీనర్లు,జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కడవెండి లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధిపై ఎమ్మెల్యే సమీక్ష





**పాలకుర్తి,సెప్టెంబర్ 09, తరంగాలు:** దేవరుప్పుల మండలంకడవెండి గ్రామంలోని వానకొండయ్య శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి ఆలయాన్ని పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి మంగళవారం సందర్శించారు. ఆలయ దర్శనం అనంతరం మండల అధికారులు, ఎండోమెంట్స్ శాఖ అధికారులతో కలిసి ఆలయ అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఇటీవల ఆలయ అభివృద్ధి కోసం ప్రభుత్వం రూ.1 కోటి నిధులు మంజూరు చేసిన విషయం తెలిసిందే. ఈ నిధులతో ఆలయ ప్రాంగణం మొత్తం పునరుద్ధరణ చేయడమే కాకుండా కళ్యాణమండపం, స్నానపు గదులు, అన్నదాన సత్రం, భక్తుల కోసం తాగునీటి సదుపాయాలు, పార్కింగ్ స్థలాలు వంటి వసతులను కల్పించాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ %-% శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం ప్రాంత ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసానికి ప్రతీక అని, ప్రతిరోజూ వందలాది మంది భక్తులు దర్శనానికి వస్తున్నారు. అందువల్ల ఆలయ అభివృద్ధి పనులు ఆలస్యం కాకుండా తక్షణమే ప్రారంభించాలి. నాణ్యతతో కూడిన సదుపాయాలు ఏర్పడితే భక్తులకు మరింత సౌకర్యం కలుగుతుందని అధికారులను ఆదేశించారు.అధికారులు ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి పనుల ప్రణాళికలను ఎమ్మెల్యే కు వివరించారు. త్వరలోనే టెండర్ ప్రక్రియ పూర్తి చేసి పనులు ప్రారంభిస్తామని తెలిపారు.గ్రామ ప్రజలు మాట్లాడుతూ ఎమ్మెల్యే కృషి వల్ల ఆలయానికి నిధులు మంజూరవడం సంతోషకరం అని పనులు పూర్తయితే ఆలయం కొత్త కాంతి సంతరించుకొని భక్తులకు అవసరమైన అన్ని సౌకర్యాలు లభిస్తాయి అని కృతజ్ఞతలు తెలిపారు.